క్లుప్తంగా

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం



సన్మానిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కందుగుల గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు కంకణాల రాజిరెడ్డి, జాలి వెంకట్ రాజిరెడ్డి, రొంటాల మల్లారెడ్డి, కదర్ల జనార్దనాచారిలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సన్మానించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వారిని శాలువాలతో సత్కరించారు.

రామడుగు ఎస్సైకి సత్కారం



రామడుగు: రామడుగు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వి.శేఖర్‌ను బీజేపీ నాయకులు మంగళవారం సన్మానించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, నాయకులు పూరెల్ల శ్రీకాంత్ గౌడ్, మల్లేశం, అనుపురం శంకర్‌గౌడ్, మాడిశెట్టి జయంత్, వేముల శ్రీనివాస్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు

రామడుగు: స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా డి.నాగరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. టీచర్లు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

'పౌరహక్కుల సభ్యులను అడ్డుకోవడం సిగ్గుచేటు'

జమ్మికుంట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రఘునాథపాలెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై నిజ నిర్ధారణకు బయలుదేరిన పౌరహక్కుల సంఘం సభ్యులను అడ్డుకోవడం సిగ్గుచేటని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన ఆరుగురు చనిపోతే, పోలీసులకు ఎలాంటి గాయాలు కాకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. పోలీసుల విధులకు అడ్డు వచ్చారంటూ పౌరహక్కుల నేతలపై కేసు నమోదు చేశారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పౌర హక్కుల సంఘం సభ్యులను అడ్డుకున్న పోలీసులపై కేసు నమోదు చేయించి, విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

అన్నదానం



జమ్మికుంట: పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగుల పాఠశాలలో మాజీ ఎంపీ, దివంగత వొడితెల రాజేశ్వర్‌రావు సతీమణి శారదాదేవి వర్ధంతి సందర్భంగా మంగళవారం అన్నదానం చేశారు. ఆటోనగర్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ పరంకుశం కృష్ణస్వామి, డాక్టర్ బుచ్చి బాబు, పాఠశాల నిర్వాహకుడు బచ్చిరాములు, విద్యార్థులున్నారు.

కుక్క దాడిలో నలుగురికి గాయాలు

వీణవంక: నర్సింగాపూర్ రజక వాడలో మంగళవారం కుక్క దాడిలో నలుగురికి గాయాలయ్యాయి. ఆరుబయట ఆడుకుంటున్న చిన్నారితోపాటు మరో ముగ్గురిపై దాడి చేసింది. బాధితులు స్థానికంగా చికిత్స పొందుతున్నారు.


నూతన కార్యవర్గం



గన్నేరువరం: మండలంలోని చీమలకుంటపల్లెలో ఆరె క్షత్రియ గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుసుంభ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా పకిడె రాజు, ప్రధాన కార్యదర్శిగా లాసాని రుక్మయ్య, కార్యదర్శిగా దొపాట మహేశ్, కోశాధికారిగా సండెసారి మహేందర్, ప్రచార కార్యదర్శిగా తిప్పారపు మల్లయ్య ఎన్నికయ్యారు.

బైక్‌లపైకి దూసుకెళ్లిన కారు

• పలువురి వాహనాలు ధ్వంసం



జమ్మికుంట: పట్టణంలో మంగళవారం రాత్రి ఓ కారు అదుపు తప్పి, రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన బైక్‌లపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో పలువురి వాహనాలు ధ్వంసమయ్యాయని స్థానికులు తెలిపారు. ఓ పార్టీకి చెందిన నాయకుడు హుజూరాబాద్ నుంచి జమ్మికుంటకు కారు డ్రైవింగ్ చేసుకుంటూ వస్తుండగా ప్రమాదం జరిగింది. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.





జెండా ఎగురవేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే సత్యం, మానకొండూర్‌లో డీఆర్డీవో శ్రీధర్..



జమ్మికుంట: మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు..

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఆరుబయట వేయొద్దని కౌన్సిల్ సభ్యులు, స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.కిషన్‌రావు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి: మండలంలో ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. చొప్పదండి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుర్రం నీరజ జెండావిష్కరణ చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులున్నారు.

మానకొండూర్ రూరల్: ప్రజాపాలన దినోత్సవాన్ని మానకొండూర్ మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. డీఆర్డీవో, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో సరిత, డీటీ సమ్మయ్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గంగాధర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జనార్దన్‌రెడ్డి, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు జెండాలు ఎగురవేశారు.

శంకరపట్నం: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం కేశవపట్నంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహసీల్దార్ భాస్కర్, ఏవో వెంకటేశ్ జెండాలను ఆవిష్కరించారు.

జమ్మికుంట: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలో, మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రమేశ్, సీఐ రవి తదితరులు జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో ఖాజామొయినొద్దీన్, రైతువేదిక ఎదుట ఏవో రాజులునాయుడు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజేశ్, మండల వనరుల కేంద్రంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ రాజేశ్‌కుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు గీకురు రవీందర్, కాంగ్రెస్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

గన్నేరువరం: ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గన్నేరువరంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ఎంపీడీవో శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. 16 గ్రామ పంచాయతీల్లో గ్రామ ప్రత్యేకాధికారులు, సిబ్బంది స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి, అమ్మ పేరిట మొక్క నాటారు. ఎంపీవో శ్రీనివాస్, ఈసీ రమేశ్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాశ్, తహసీల్దార్ వెంకటలక్ష్మి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఎంపీడీవో రాజేశ్వరి, మాజీ వైస్ చైర్మన్ పూరెల్ల రాజగోపాల్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో...



గంగాధర: మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రజిత..



శంకరపట్నంలో..

'విమోచనం' అధికారికంగా నిర్వహించాలి





ఇల్లందకుంటలో జెండా ఎగురవేసిన బీజేపీ నాయకులు, హుజూరాబాద్‌లో..

ఇల్లందకుంట: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గరుడ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేశారు. నాయకులు కంకణాల సురేందర్‌రెడ్డి, అంతం ఎల్లారెడ్డి, ఎండీ.షఫీఖాన్, శక్తి కేంద్ర ఇన్‌చార్జులు రాంబాబు, సమ్మయ్య, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్‌లో భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సబ్ జైలులో మొక్క నాటారు. కార్యక్రమంలో నాయకులు కేసరి శేషయ్య, తూముల శ్రీనివాస్, మంచికట్ల సదానందం, సుధాకర్‌రావు, కొలిపాక శ్రీనివాస్, రావుల వేణు, తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: వెలిచాల గ్రామంలో బీజేపీ నాయకులు మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ప్రధాన చౌరస్తాలో జాతీయ జెండా ఎగురవేశారు. వీర్ల రాంచందర్‌రావు, ముచ్చె రాజేందర్, ఉప్పు శ్రీనివాస్‌పటేల్, కాడె నర్సింగం, పెద్దిగారి ఎల్లయ్య, నాగరాజు, మహేశ్ తదితరులున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేశ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. నిజాం దుర్మార్గపు పాలన నుంచి హైదరాబాద్ ప్రజలకు విమోచనం కలిగినందున సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శీలం శ్రీనివాస్, పల్లపు రవి, మోతె స్వామి, ఠాగూర్ రాకేశ్, మోడెం రాజు, పత్తి జనార్దన్‌రెడ్డి, ఉడుగుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కుంగ్‌ఫూ పోటీలకు ఎంపిక



విష్ణు

గంగాధర: మండలంలోని బూర్గుపల్లికి చెందిన ఆడపు విష్ణు జాతీయ కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. ఉష కుంగ్‌ఫూ అకాడమీకి చెందిన తాను ఈ నెల 19న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు అతను పేర్కొన్నాడు.

నూతన నియామకం



అనిల్‌కుమార్‌రెడ్డికి నియామక పత్రం అందిస్తున్న సుమన్‌రెడ్డి

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామానికి చెందిన కర్ర అనిల్‌కుమార్‌రెడ్డి తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ఎలిమినేటి సుమన్‌రెడ్డి ఆయనకు నియామకం పత్రం అందజేశారు. అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి యువజన సంఘాల ఐక్యత కోసం పని చేస్తానని, సమస్యలపై పోరాడతానన్నారు. తన నియామకానికి సహకరించిన రెడ్డి సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

లెదర్ పార్కు నిర్మించాలి

చొప్పదండి: రుక్మాపూర్ శివారులోని ప్రభుత్వ భూముల్లో లెదర్ పార్కును వెంటనే నిర్మించాలని చర్మ ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పాత్తూరి రమేశ్ కోరారు. ఈ మేరకు మంగలవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మంగళవారం వినతి పత్రం అందించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లెదర్ పార్కు నిర్మాణానికి 136 ఎకరాల భూమి కేటాయించారని, అది నిరుపయోగంగా ఉందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి, చర్మకారులకు లబ్ధి చేకూరేలా చూడాలని విన్నవించారు. వచ్చే శాసనసభ శీతాకాల సమావేశాల్లో బడ్జెట్ కేటాయించేలా చూడాలన్నారు. ఆయన వెంట కనకం శ్యాం తదితరులున్నారు.

విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం



గోపాల్‌రావుపేటలో ర్యాలీ తీస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞమహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. స్వామివారి పతాకావిష్కరణ చేసి, హోమం నిర్వహించారు. వేదపండితుడు కోటగిరి ప్రవీణ్‌కుమార్ శర్మ మాట్లాడుతూ.. ఈ సృష్టికి మూలం విశ్వకర్మ భగవానుడేనన్నారు. అనంతరం విశ్వకర్మలు దేవాలయం నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్వామివారి చిత్రపటానికి పూజ చేశారు.

చొప్పదండి: విశ్వకర్మ మహర్షి జయంతి వేడుకలను రుక్మాపూర్‌తోపాటు చొప్పదండి పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఆవరణలో మంగళవారం నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

చిగురుమామిడి: మండలంలోని 17 గ్రామాల్లో విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ కమిటీల ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని చిత్రపటాలకు శోభాయాత్ర చేపట్టారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండలశాఖ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సదాచారి, ఉపాధ్యక్షుడు అనుహోజు బాలకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: గోపాల్‌రావుపేటలో మంగళవారం శ్రీ విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి, ఊరేగింపు చేపట్టారు. విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు, గ్రామస్తులున్నారు.

శంకరపట్నం: కేశవపట్నం శివారులో మంగళవారం విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు సదానందం, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బస్వయ్య, తిరుపతి, దేవరాజ్ తదితరులున్నారు.

పరిసరాలను శుభ్రం చేసుకోవాలి

జమ్మికుంట: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములవ్వాలని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ మహేశ్ కోరారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని బాలుర పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటే రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శ్రీకాంత్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'రాజకీయ ఉనికి కోసమే తప్పుడు వ్యాఖ్యలు'

హుజూరాబాద్: రాజకీయ ఉనికి కోసమే ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ నాయకుడు టేకుల శ్రవన్ ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇప్పటికైనా దిగజారుడు మాటలు మానుకోవాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు భార్య, బిడ్డను అడ్డం పెట్టుకొని సెంటిమెంట్ డైలాగులతో ప్రజలను మభ్యపెట్టి గెలిచారని ఎద్దేవా చేశారు.

భారత్ ప్రతిభరత్న అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న సత్యంగౌడ్

హుజూరాబాద్: భారత్ ప్రతిభరత్న అవార్డును అందుకున్నట్లు హుజూరాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి నాగుల సత్యంగౌడ్ మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జై జవాన్, జై కిసాన్, జై కళాకార్, భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీడీ ఆర్గనైజేషన్ జాతీయ, అంతర్జాతీయ ఆధ్వర్యంలో సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు కాదరి వెంకట్‌రమణారావు అవార్డు అందించారన్నారు. కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ సుబ్రహ్మణ్యస్వామి, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, చకిలం అసోసియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చెకిలం సుధాకర్, సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ హాజరయ్యారని పేర్కొన్నారు.

మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి: మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చొప్పదండిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం ప్రారంభించారు. మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో తొలి సభ్యత్వాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజకు అందించారు. మహిళా కాంగ్రెస్ 40 వసంతాల నేపథ్యంలో రూ.100కే సభ్యత్వ నమోదు చేపట్టినట్లు సత్యప్రసన్నరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మహిళా నాయకులు నేరెళ్ల కవిత, గుంటి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పత్రాలు అందజేత

చొప్పదండి పట్టణంలో అర్హులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పత్రాలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం అందజేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ ఆధ్వర్యంలో స్వచ్ఛతా–హీ–సేవ కార్యక్రమంలో భాగంగా మహిళలచే ప్రతిజ్ఞ చేయించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి, నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, గంగయ్యగౌడ్, కృష్ణహరి, శ్రీనివాస్‌గౌడ్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

• కలెక్టర్ పమేలా సత్పతి



మొక్క నాటి, నీరు పోస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

తిమ్మాపూర్: గ్రామాల్లో పరిశుభ్రత అందరి బాధ్యత అని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండలో మంగళవారం నిర్వహించిన ర్యాలీకి ఆమె హాజరయ్యారు. గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. జీవజాతికి ఎంతో హానికరమైన ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. మొక్కలు నాటి, వాటి రక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామంలో ఎన్ని మొక్కలు నాటుతున్నారని డీపీవో రవీందర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డీవో శ్రీధర్, యూనిసెఫ్ కో–ఆర్డినేటర్ కిషన్ స్వామి, బాధ్యులు రమేశ్, వేణు, జీపీ కార్యదర్శి తార పాల్గొన్నారు.

నుస్తులాపూర్ లడ్డూ రూ.20 వేలు



లడ్డూతో తుమ్మనపల్లి శ్రీనివాసరావు

తిమ్మాపూర్: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9 రోజులు పూజలందుకున్న గణేశుని విగ్రహాల నిమజ్జనం తిమ్మాపూర్ మండలంలో మంగళవారం కూడా కొనసాగింది. తిమ్మాపూర్ రచ్చబండ వినాయకుని ఊరేగింపును గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. వివిధ మండపాల్లో లడ్డూలను వేలం వేశారు. నుస్తులాపూర్ శ్రీ ఆంజనేయ సహిత భవానీ శంకర దేవాలయంలో గణేశుని లడ్డూను మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు రూ.20,016కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని మొక్కుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం



చిన్నముల్కనూర్‌లో క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హుజూరాబాద్‌రూరల్: పెద్దపాపయ్యపల్లి, కందుగుల గ్రామాల్లోని తెలంగాణ తల్లి విగ్రహాలకు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సంఘం ఐలయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బదులు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు పోచంపల్లి సదయ్య, యూత్ అధ్యక్షుడు కత్తుల రాజు, మాజీ సర్పంచ్ రజిత, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు శిరీష, నాయకులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించిన స్థలంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం చిగురుమామిడి మండలంలోని చిన్నముల్కనూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి కొంరయ్య తదితరులున్నారు.

గన్నేరువరం: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మీసాల ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించే స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పెట్టి, తెలంగాణ తల్లిని అవమానించారని ఆరోపించారు. నాయకులు సుధాకర్, లక్ష్మణ్, భూమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపూర్: రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటును నిరసిస్తూ తిమ్మాపూర్ మండల బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. మన్నెంపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ సమాజం వ్యతిరేకిస్తోందని తెలిపారు. జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు ఉల్లెంగుల పద్మ, సాయిల్ల కొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

రామడుగు: గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. అండర్–16 విభాగంలో వి.వంశిక, ఆర్.సంహిత, కె.సృజన, బి.శ్రీహర్ష, సీహెచ్.కార్తీక్, కె.సుమంత్ ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. బుధవారం గంగాధర మండలంలోని కురిక్యాలలో నిర్వహించే రాష్ట్రస్థా యి పోటీల్లో వీరు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించా రు. కార్యక్రమంలో హెచ్‌ఎం, టీచర్లు పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామికి నివాళి



నివాళి అర్పిస్తున్న వాకర్స్ సభ్యులు

హుజూరాబాద్: పట్టణంలోని హైస్కూల్లో వాకర్స్ సభ్యులు మంగళవారం పెరియార్ ఈవీ రామస్వామి 146వ జయంతి నిర్వహించారు. రామస్వామి గొప్ప సంఘసంస్కర్త అని, మూఢనమ్మకాలపై పోరాటం చేశారన్నారు. రాజకీయాల్లో పెను మార్పులు తెచ్చిన నాయకుడని, కుల నిర్మూలన, వితంతు వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ సభ్యులు వేల్పుల రత్నం, పల్కల ఈశ్వర్‌రెడ్డి, పాక సతీశ్, ఇల్లందుల సమ్మయ్య, మాజీ ఎంపీపీ పోలిశెట్టి వెంకటరాజం తదితరులు పాల్గొన్నారు.